# సెలవు నిబంధనలు

ఫండమెంటల్ రూల్సు యొక్క అనెగ్జర్-III నందు సెలవు నిబంధనలు-1933 చేర్చబడియున్నవి. ఈ సెలవు నిబంధనలు ప్రభుత్వ ఉద్యోగులతోపాటు అన్ని యాజమాన్యములలోని ఉపాధ్యాయులకు వర్తించును. ఇందులో సంపాదిత సెలవు, అర్ధజీతపు సెలవు, జీతనష్టపు సెలవు అను మూడు రకములున్నవి. యఫ్,ఆర్. అనెగ్జర్-VII నందు క్యాజువల్ సెలవులకు సంబంధించిన నిబంధనలు చేర్చబడియున్నవి. ఉద్యోగి అర్హత కలిగి వున్నప్పుడు అతడు కోరిన సెలవును మాత్రమే మంజూరు చేయాలి.

**సంపాదిత సెలవు (Earned Leave) :** ఎ) సరళీకృతము చేయబడిన నిబంధనల మేరకు నాన్-వెకేషన్ డిపార్టుమెంట్ ఉద్యోగులకు ప్రతి జనవరి 1న 15 రోజులు, జులై 1న 15 రోజులు చొప్పున అడ్వాన్సుగా జమ చేయబడును. (జి.ఓ. 384 ఆర్థిక తేది. 05.11.1977 - అధ్యాపక దర్శిని, 2) వెకేషన్ డిపార్టుమెంట్ వారికి జనవరి 1న 3 రోజులు, జులై 1న 3 రోజులు చొప్పున జమ చేయబడును. (జి.ఓ. 317 ఆర్థిక, తేది. 15.09.1994 అ.ద. 12). తాత్కాలిక ఉపాధ్యాయులకు అందులో సగము (2+2) యివ్వబడుతుంది. వారు శాశ్వత ఉద్యోగులైన పిదప మిగిలిన సెలవు తిరిగి జమ (రీక్యాస్ట్) చేయబడుతుంది. 300 రోజులకు మించి యీ సెలవు నిల్వవుండదు. (జి.ఓ. 232 ఆర్థిక, తేది. 19.02.2005 - అ.ద. 22) ఒకేసారి గాని, ఇతర సెలవులతో కలిపి గాని, 180 రోజుల వరకు వాడుకొనవచ్చును (ఎపిఎల్ఆర్ 11 & 12). (జి.ఓ. నం. 153 ఆర్థిక, తేది. 04.05.2010).

బి) వేసవి సెలవులలో డ్యూటీ చేసినప్పుడు పనిచేసిన దినములకు మాత్రమే వేసవి సెలవులు కోల్పోయినట్లుగా భావించి ఆ రోజులకు మాత్రమే సంపాదిత సెలవు జమ చేస్తారు. (జి.ఓ.ఎంఎస్.నం. 114 ఆర్థిక, తేది. 28.04.2005).

వేసవిలో విధి నిర్వహణకు సంపాదిత సెలవు = $\left[365 \times \frac{1}{11}\right] - \left[\frac{27 \times \text{వాడుకొన్న సెలవులు}}{\text{మొత్తం సెలవులు}}\right] - 6$

**సరెండరు సెలవు (Surrender Leave) :** ఉద్యోగులు తమ సంపాదిత సెలవు ఖాతా నిల్వ నుండి 12 నెలల కాల వ్యవధిలో 15 రోజుల చొప్పున, 24 నెలల కాల వ్యవధిలో 30 రోజుల చొప్పున సంపాదిత సెలవును ప్రభుత్వమునకు దఖలుపరిచి (సరెండ్ చేసి) నగదును పొందవచ్చును. (జి.ఓ. 172 ఆర్థిక, తేది. 01.07.1974 - అ.ద.- 2). ఈ సౌకర్యము అన్ని యాజమాన్యములలోని ఉపాధ్యాయులకు వర్తించును. (జి.ఓ. 418 ఆర్థిక, తేది. 18.04.1979 - అ.ద.-2). ఆ కాలమునకు డ్యూటీ అలవెన్సు మరియు కన్వేయన్స్ అలవెన్స్ తప్ప మూలవేతనముతోపాటు అన్ని రకాల అలవెన్సులు చెల్లించబడును. సంపాదిత సెలవును మంజూరు చేయు అధికారయే యీ సెలవును కూడా మంజూరు చేస్తారు. జి.ఓ.నం. 294 ఆర్థిక, తేది. 06.11.1988.

**సంపాదిత సెలవు నగదుగా మార్చుకొనుట (Encashment of E.L.) :** ఉద్యోగి రిటైరైనా, చనిపోయినా అతని సెలవు ఖాతాలో నిల్వయున్న సంపాదిత సెలవునకు 300 రోజులు వరకు నగదు చెల్లిస్తారు. డ్యూటీ అలవెన్సు తప్ప రిటైరయ్యే నాటికి అర్హతగల జీతము, అలవెన్సులు అన్ని చెల్లిస్తారు.

**అర్థజీతపు సెలవు (Half Pay Leave) :** సర్వీసు రెగ్యులరైజేషన్ పిదప నియామకపు తేదీ నుండి ప్రతి పూర్తి సంవత్సరమునకు 20 రోజులు చొప్పున అర్థజీతపు సెలవు జమచేయబడుతుంది. నిల్వ మొత్తమునకు గరిష్ఠ పరిమితిలేదు. దీనిని వైద్య కారణముల పైనను, వ్యక్తిగత కారణముల పైనను వినియోగించుకొనువచ్చును. (ఎపిఎల్ఆర్ రూల్-13) తాత్కాలిక ఉద్యోగులు కూడ 2సం॥ల సర్వీస్ పూర్తి చేసియున్నచో వైద్య కారణములపై యీ సెలవును వాడుకొనవచ్చును. అర్థ జీతపు సెలవు కాలమునకు మూలవేతనములో సగము, కరువు భత్యంలో సగము మరియు అలవెన్సులు పూర్తిగాను చెల్లించబడతాయి. అర్థజీతపు సెలవు 6 నెలలు మించినచో అలవెన్సులు చెల్లించబడవు.

**కమ్యూటెడ్ సెలవు (Commuted Leave):** వైద్య కారణములపై మాత్రమే యీ సెలవును వినియోగించుకోవాలి. ఈ సెలవు కాలమునకు రెట్టింపు రోజులు అర్థజీతపు సెలవు ఖాతా నుండి తగ్గించి, పూర్తి జీతము చెల్లించబడును. సర్వీసు మొత్తముపై 240 రోజుల వరకు మాత్రమే కమ్యూటెడ్ సెలవు అనుమతించబడుతుంది. (ఏ.పి.ఎల్.ఆర్. - రూలు : 15బి).

దీనికి అదనంగా క్యాన్సరు, మానసిక జబ్బు, కుష్టు, క్షయ, గుండె జబ్బు, కిడ్నీ ఫెయిల్యూర్ గలవారికి 6 నెలల వరకు అర్థజీతపు సెలవు కాలానికి పూర్తి జీతము చెల్లించబడుతుంది. (జి.ఓ. 188 386 & జి.ఓ.

449లు – అ.ద.2, జి.ఓ. 268 ఆర్థిక తేది: 29.10.1991) అర్ధజీతపు సెలవు నిల్వలో లేనివారికి యీ సెలవు సౌకర్యం వర్తించదు. జి.ఓ. 590, తేది. 06.08.1980 – అ.ద. 8 ద్వారా యీ సౌకర్యము స్థానిక సంస్థలు, ఎయిడెడ్ వారికి కూడా వర్తింపజేయబడినది.

**అర్ధజీతపు సెలవునకు నగదు చెల్లింపు (Encashment of HPL) :** రిటైరైన లేక చనిపోయిన ఉద్యోగుల ఖాతాలో నిల్వవున్న అర్ధజీతపు సెలవునకు నిర్దేశిత ఫార్ములా ప్రకారము నగదు చెల్లించబడును. ఉద్యోగి ఖాతాలో నిల్వ ఉన్న సంపాదిత సెలవుపోను 300 రోజుల గరిష్ఠ పరిమితితో మిగిలిన అర్ధ జీతపు సెలవుకు నగదు చెల్లించబడును. (జిఓ. ఎంఎస్.నం. 154 ఆర్థిక, తేది. 04.05.2010). (ఈ సౌకర్యం ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్నది.)

$$\text{అర్ధ జీతపు సెలవుకు నగదు} = \frac{\text{వేతనంలో సగం + డిఏ}}{30} \times \text{ అర్ధ జీతపు సెలవు రోజులు}$$

**జీతనష్టపు సెలవు (Extra-Ordinary Leave on Loss of Pay) :** ఉద్యోగికి సంపాదిత సెలవుగాని, అర్ధజీతపు సెలవుగాని నిల్వలో లేనప్పుడు, లేక అవి వున్నను, అతడు ప్రత్యేకంగా కోరినప్పుడు జీతనష్టపు సెలవు మంజూరు చేయబడుతుంది. (ఎపిఎల్ఆర్ రూలు–16) ఈ సెలవు సీనియార్టీ, ప్రమోషన్లకు లెక్కలోకి తీసుకోబడుతుంది. కొన్ని పరిమితులతో పెన్షన్ లెక్కింపుకు కూడా పరిగణనలోనికి తీసుకొనబడుతుంది. ఒకేసారి 5 సం॥లకు మించి యీ సెలవులో కొనసాగినచో ఉద్యోగము కోల్పోయినట్లుగా భావించబడుతుంది. (ఎపిఎల్ఆర్ రూలు 5ఎ).

**లీవ్ నాట్ డ్యూ (Leave not due) :** సంపాదిత సెలవుగాని, అర్ధజీతపు సెలవుగాని నిల్వలో లేనప్పుడు ప్రత్యేక పరిస్థితులలో యాజమాన్యము అర్ధజీతపు సెలవును "లీవ్ నాట్ డ్యూట్"గా మంజూరు చేయవచ్చును. (ఎఫ్ఆర్–31, రూలింగ్ 15సి & 18ఇ). ఈ విధంగా మంజూరు చేసిన సెలవును భవిష్యత్‌లో ఉద్యోగి సంపాదించు అర్ధజీతపు సెలవు నుండి మినహాయిస్తారు. దీనిని కమ్యూటెడ్ సెలవుగా వాడుకొను అవకాశం లేదు.

**ప్రసూతి సెలవు (Maternity Leave) :** వివాహిత అయిన మహిళా ఉద్యోగికి – పర్మినెంట్ అయినా, టెంపరరీ అయినా, కాన్పుకు 2010 వేతన స్కేళ్ళ ప్రకారం 180 రోజులుగా పెంపుదల చేయబడినది. (జిఓ.ఎంఎస్.నం. 152 ఆర్థిక, తేది. 04.05.2010), అబార్షన్‌కు 6 వారములు జీతముతో కూడిన సెలవు మంజూరు చేయబడుతుంది.(ఎఫ్ఆర్–101 & జిఓ 254 ఆర్థిక, తేది. 10.11.1995 అ.ద.13) చనిపోయిన బిడ్డను ప్రసవించినా ఈ సెలవు వర్తిస్తుంది. కాన్పు నాటికి ఇద్దరి కంటె తక్కువ మాత్రమే కలిగియుండి తదుపరి కవల పిల్లలు పుట్టినా ఈ సెలవు వర్తిస్తుంది. వేసవి సెలవుల మధ్యలో కాన్పు జరిగితే కాన్పు జరిగిన రోజు నుండి 180 రోజులలో వేసవి సెలవు రోజులు పోను మిగిలిన కాలమునకు ప్రసూతి సెలవు మంజూరు చేయబడుతుంది. (జిఓ 463 విద్య, తేది. 04.05.1979 అ.ద.10) ఈ సెలవు మంజూరు అధికారం ఎంఇఓ / ప్ర.ఉ.లకు దఖలు పరచడమైనది. (జిఓ 84 విద్య; తేది.17.09.2012)

**పితృత్వ సెలవు (Petarnity Leave) :** భార్య ప్రసవిస్తే భర్తకు ప్రత్యేక సెలవు 15 రోజులు మంజూరు చేస్తారు. ఇది తాత్కాలిక ఉద్యోగులకు కూడా వర్తిస్తుంది. (జిఓ.ఎంఎస్.నం. 231 ఆర్థిక, తేది. 16.09.2005, అ.ద. 22). ఈ సెలవును భార్య ప్రసవించిన తేదీకి 15రోజులు ముందుగాని, ప్రసవించిన తేదీ నుండి 6 నెలలలోపుగాని వాడుకొనవచ్చును. (మెమో నం.20129... తేది. 21.07.2010)

**స్పెషల్ డిజెబిలిటి లీవు (Special Disability Leave) :** అధికారిక విధులు నిర్వహిస్తూ గాయపడి, విధులు నిర్వహించలేని స్థితిలో నున్న వారికి 24 నెలల వరకు యీ సెలవు యివ్వబడుతుంది. నాన్ గజిటెడ్ వారికి సివిల్ సర్జన్, గజిటెడ్ ఆఫీసర్లకు జిల్లా మెడికల్ బోర్డు యిచ్చిన సర్టిఫికెట్ మేరకు యీ సెలవు మంజూరవుతుంది. ఈ సెలవు కాలంలో మొదటి 4 మాసములకు పూర్తి జీతము, తదుపరి అర్ధజీతము మంజూరు చేయబడుతుంది. (ఎఫ్ఆర్ 83)

**స్టడీ లీవు (Study Leave) :** ఇది ఉపాధ్యాయులకు సాధారణ సౌకర్యంగా లేదు, అయితే కనీసం 5 సం॥ల సర్వీసు గల షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు తదుపరి ప్రమోషన్‌కు అవసరమైన అదనపు విద్యార్హతలు సంపాదించుకొనుటకై 2 సంవత్సరముల వరకూ యీ సెలవు అనుమతించబడును. (జిఓ 342 ఎస్‌డబ్లు, తేది. 30.08.1977 – అ.ద.14). కాగా షెడ్యూల్ ఏరియాకు చెందిన షెడ్యూలు తెగల ఉపాధ్యాయులు 3 సం॥ల సర్వీసు కలిగి వున్నా పై సౌకర్యమును వినియోగించుకొనవచ్చును.

**క్యాజువల్ లీవు (Casual Leave):** ఒక క్యాలండరు సంవత్సరములో 15 రోజుల వరకు వాడుకొనవచ్చును.

మహిళా ఉపాధ్యాయులు అదనంగా మరో 5 రోజులు వాడుకొనవచ్చును. (జిఓ 374, తేది. 16.03.1996 – అ.ద.14), ప్రభుత్వ సెలవు దినములతో కలిపి యీ సెలవును 10 రోజులకు మించకుండా వాడుకొనవచ్చును.

**స్పెషల్ క్యాజువల్ లీవు (Special Casual Leave) :** వెకేషన్ డిపార్టుమెంటులో పనిచేయు ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రత్యేక అవసరములకు (Direnecessity or pressing family circumstances) సం॥లో 7 రోజుల వరకు వాడుకొనవచ్చును.

దానితోపాటు మరికొన్ని సందర్భాలలో అదనంగా స్పెషల్ క్యాజువల్ సెలవు మంజూరు చేయబడుతుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆటల పోటీలలో పాల్గను వారికి 30 రోజుల వరకు, ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమములలో పాల్గను వారికి 30 రోజుల వరకు, ఎపి సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వంగల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులకు 21 రోజులు మంజూరు చేయబడుతుంది. రక్తదానం చేసినవారికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ సెలవు యివ్వబడుతుంది. (జిఓ 137 ఎంహెచ్, తేది. 23.02.1984)

**కుటుంబ నియంత్రణ ప్రత్యేక సెలవు :** కు.ని.శస్త్ర చికిత్స చేయించుకొన్న మహిళా ఉద్యోగులకు 14 రోజులు, పురుషులకు 6 రోజులు ప్రత్యేక సెలవు యివ్వబడుతుంది. శస్త్ర చికిత్స తదుపరి సమస్యలు ఏర్పడినప్పుడు వైద్యుని సిఫారసుపై స్త్రీలకు 14 రోజుల వరకు, పురుషులకు 7 రోజుల వరకు అదనపు సెలవు మంజూరు చేయబడుతుంది. (జిఓ 1415 ఎంహెచ్, తేది. 10.06.1968 – అ.ద.2). భార్య శస్త్ర చికిత్స చేయించుకొన్నప్పుడు వైద్యుని సిఫారసు మేరకు పురుష ఉద్యోగులకు కూడా 7 రోజులు సెలవు అనుమతించబడుతుంది.

మొదటిసారి శస్త్ర చికిత్స విఫలమైనదని వైద్యుడు ధృవీకరించినప్పుడు రెండవసారి శస్త్ర చికిత్సకు కూడా యీ సెలవు మంజూరు చేయబడుతుంది. రీక్యానలైజేషన్ తప్పనిసరియైన పరిస్థితులలో 21 రోజులు ప్రత్యేక సెలవు మంజూరు చేయబడుతుంది.

**ఆప్షనల్ సెలవు (Optional Holiday):** ప్రభుత్వము ఒక క్యాలండరు సంవత్సరములో ప్రకటించిన ఆప్షన్ సెలవుల జాబితా నుండి ఏవేని 5 రోజులు వాడుకొనవచ్చును. (జిఓ 1205 విద్య, తేది. 23.10.1981 అ.ద.8)

**కాంపెన్సేటరీ సెలవు(Compensatory Leave) :** సంబంధిత అధికారి ఉత్తర్వు మేరకు ప్రభుత్వ సెలవు దినములలో పనిచేసినప్పుడు నష్ట పరిహారంగా యీ సెలవు యివ్వబడుతుంది. ఇది 7 రోజులకు మించి నిల్వ వుండదు. ఒక సంవత్సరములో 10 రోజులకు మించి వాడుకొనరాదు. (మెమో 13112, తేది. 01.03.1958 అ.ద.2) పనిచేసిన రోజుల నుండి 6 నెలల లోపుగాని, మంజూరు చేసిన తేదీ నుండి 6 నెలల లోపుగాని దీనిని వాడుకోవాలి.

**హిస్టెరెక్టమీ సెలవు :** హిస్టెరెక్టమీ ఆపరేషన్ చేయించుకొన్న మహిళా ఉద్యోగులకు సివిల్ సర్జన్ సలహామేరకు 45 రోజులు మించకుండా ప్రత్యేక సెలవు మంజూరు చేస్తారు. (జిఓ.ఎంఎస్.నం 52 తేది. 01.04.2011.)

**సాధారణ నియమములు :** 1. వెకేషన్ (అనగా 15 రోజులకు మించిన ప్రభుత్వ సెలవు)కు ముందు రోజులకుగాని లేక వెనుక రోజులుగాని అర్హతగల సెలవు పెట్టుకొనవచ్చును. (ఎపిఎల్ఆర్–22ఎ) దసరా, సంక్రాంతి సెలవులకు యీ సౌకర్యం లేదు. ఈ సెలవులకు ముందు రోజుగాని, వెనుక రోజుగాని గైరు హాజరైనప్పుడు యీ సెలవుల కాలమునకు కూడా అర్హతగల సెలవు పెట్టుకొనవలసి వుంటుంది. (ఆర్‌సి నం. 10324/ఇ4–2/69 తేది. 07.11.1969 – అ.ద.2).

2. వెకేషన్ డిపార్టుమెంట్ ఉద్యోగులు వేసవిలో పనిచేసిన కాలానికి దామాషా ప్రకారము సంపాదిత సెలవు జమచేస్తారు. వెకేషన్‌ను 15 రోజులకంటే తక్కువ వాడుకొంటే పూర్తి సెలవు జమచేయబడుతుంది. (ఎఫ్ఆర్ 82(బి) రూలింగ్ – 6 & జిఓ 35, తేది. 16.01.1981 అ.ద.2)

3. క్యాజువల్ **(C.L., Spl. C.L., O.H.)**లను ఒకేసారి 10 రోజులకు మించకుండా వాడుకోవాలి. ప్రభుత్వ సెలవులతో కలిపి కూడా 10 రోజులకు మించరాదు.

4. పెట్టుకొన్న సెలవునకు ముందు మరియు వెనుక ప్రభుత్వ సెలవులుంటే రెండువైపుల వాటికి (Prefix or Suffix)పర్మిషన్ యిస్తారు.